18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 28 జనవరి 2025 పేజీలు : 12

# మూడు చింతలపల్లిలో తందూర్ రెస్టారెంట్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తోటకూర వజ్రేష్ యాదవ్**



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

షామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 27): మూడు చింతలపల్లి మండలంలోని పోతారం గ్రామంలో నూతనంగా తందూర్ రెస్టారెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...

మిగతా 3లో

# మున్సిపల్ ముందే అక్రమ కట్టడం

- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణం
- అక్రమ నిర్మాణం వెనుక మున్సిపల్ అధికారుల పాత్ర
- వికారాబాద్‌లో పేదోడికి ఒక న్యాయం.. ఉన్నోడికి ఒక న్యాయం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 27): సామాన్యులు తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే పునాధి తీసే క్రమంలోనే మున్సిపల్ అదికారులు అక్కడకి వాలిపోయి అనుమతులు ఉన్నాయా అని ఆరా తీస్తారు. కాని ఆర్థికంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న వారు ఎన్నో అక్రమ నిర్మాణాలు చేసినప్పటికి వారిని మున్సిపల్ అధికారులు కన్నెత్తి కూడా చూడని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాజాగా మున్సిపల్ కార్యాలయం ముందే అక్రమ నిర్మాణం కొనసాగుతున్నప్పటికి అధికారులు ఆ నిర్మాణాన్ని చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలలోకి వెళితే...

మిగతా 3లో

## మున్సిపాలిటీల్లో...

# ప్రత్యేకాధికారుల పాలన

- జిల్లా పత్ర్యేకాధికారిగా పత్రిమా సింగ్
- సోమవారం నాడు బాధ్యతల స్వీకరణ



ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27) : జిల్లాలోని పురపాలక, నగరపాలక సంఘాలకు చెందిన పాలక వర్గాల పదవీకాలం ముగియడంతో పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లాలో 12 మున్సిపాలిటీలకు, 3 కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమింది. ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, పెద్ద అంబర్‌పేట్, షాద్‌నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆమె సోమవారం నాడు కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.



చేవెళ్ల మున్సిపాలిటీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి,

**చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీలకూ కమీషనర్ల నియామకం**

ఇటీవలే కొత్తగా అవతరించిన చేవెళ్ల, మొయి నాబాద్ మున్సిపాలిటీలకు సైతం ప్రభుత్వం కమీషనర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చేవెళ్ల, మొయినాబాద్ మండలాలకు గతంలోనే మండల పరిషత్ పాలక వర్గాల పదవీకాలం ముగిసినప్పటీకీ తాజాగా మున్సి పాలిటీలుగా ఏర్పాటుచేయబడిన ఈ రెండు మున్సిపాలిటీలకు కొత్తగా కమీషనర్లను నియమిస్తూ... ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ క్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ కమీషనర్‌గా కృష్ణ మోహన్‌రెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా శరత్ చంద్ర నియమితుల య్యారు.



మొయినాబాద్ మున్సిపాలిటీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న శరత్ చంద్ర

వీరిరువురు సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ రెడ్డిమాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసు కొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా నని, ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శరత్ చంద్ర అదనంగా మొయినాబాద్ మున్సిపాలిటీకి ఇంచార్జి కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రమంలో ఆయన సోమవారం నాడు మొయినాబాద్ మండల అభివృద్ధి కార్యాలయానికి చేరుకొని మున్సిపాలిటీలో విలీనమవుతున్న గ్రామాలకు సంబంధించిన రికార్డులను ఇకనుంచి ముట్టుకోవద్దని, వాటికి సంబంధించిన బీరువాను తాము స్వాదీనం చేసుకుంటున్నామని మండల అధికారులకు తెలిపారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే ఎనిమిది గ్రామ పంచాయతీలలో పరిపాలన మున్సిపల్ అధికారుల ఆదీనంలో కొనసాగనుందని తెలిపోయింది.

## పీర్జాదిగూడలో

# ఆదర్శ పాలన అందించాము...

- సభ్యులందరి సహకారంతో సమగ్రాభివృద్ధి
- ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు...
- పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి
- పాలక మండలి సభ్యులను సన్మానించిన కమీషనర్ త్రిలేశ్వర్ రావు



మేడిపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 27):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా భవిష్యత్ తరాలకు ఆదర్శ పాలన అందించామని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఈ నెల 26తో మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో తొలి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మాజీ కొ ఆప్షన్ సభ్యులు నజియా జావీద్ ఖాన్ లను కమీషనర్ త్రిలేశ్వర్ రావు ఘనంగా షాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు.

మిగతా 3లో

## మున్సిపాలిటీ ప్రజలకు సదా కృతజ్ఞుడనై ఉంటాను

- మొట్టమొదటి చైర్మన్‌గా అవకాశం గొప్ప గౌరవం
- నాలుగు సంవత్సరాలు తొమ్మిది నెలలపాటు ప్రజలకు సేవ చేశాను
- భారత రాజ్యాంగం అందించిన గొప్ప గౌరవం
- ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు
- మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



6 లో

## ప్రజావాణి ద్వారా వచ్చే ప్రజల అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ నారాయణరెడ్డి
- 27నాటి ప్రజావాణికి 67 ఫిర్యాదులు



ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 27) : ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేధిక ప్రజావాణి ద్వారా వచ్చే ప్రజల ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ విభాగాలకు సంబంధించిన మొత్తం 67 ఫిర్యాదులు అందాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని

మిగతా 2లో

# బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్‌గా ఐదేళ్ల పదవి కాలంలో సంతృప్తి

- బడంగ్పేట్ కార్పొరేషన్ ఐదేళ్లలో **450** కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- కోవిడ్19, వరదల కాలంలో కార్పొరేషన్ ప్రజలందరికీ సహకారాలు అందించిన పారిజాత రెడ్డి
- కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లు, ప్రజలు సహకరించినందుకు ధన్యవాదాలు
- ప్రతి డివిజన్లో డెవలప్ మెంట్ కు సమానత్వం వహించిన మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 27): మేయర్ గా ఐదేళ్లు పదవీకాలంలో సంతృప్తిగా ఉందినీ,బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుండి( 2020-25 )లో సుమారు కార్పొరేషన్లో 450 కోట్ల వివిధ శాఖల నిధులతో అభివృద్ధి పనులకు నిర్వహించామని మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తన నివాసంలో కార్పొరేషన్ మేయర్ గా ఐదేళ్ల కాలంలో సంతృప్తితో సుమారు 450 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశానని సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కార్పొరేషన్ అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రధాన రహదారులు బట్టేల్ గుట్ట సుందరీకరణకు , నూతన మున్సిపల్ బిల్డింగ్, డి ఆర్ సి సి సెంటర్ కు అదేవిధంగా రోడ్డు వైడింగ్ డెవలప్మెంట్ చేయడం జరిగిందన్నారు. కోవిడ్19 సమయంలో అభివృద్ధి పనులు ఆగకుండా చేయడం జరిగిందని, వరదలు ముంచిత్తి ప్రజల ఆస్తి నష్టం భారీగా జరిగిందని ఆ సమయంలో నిరుపేద, పేద మధ్యతరగతి కుటుంబాలకు మా కార్పొరేషన్ నుంచి కార్పొరేటర్లు తో మేము సహాయ సహకారాలు కావలసిన సదుపాయాలు కల్పించమన్నారు. ఈ అవాంతరాలను అధిగమించి కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అభివృద్ధిలో సహకరించిన అన్ని డివిజన్ల ప్రజలకు అధికారులకు తోటి కార్పొరేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడంగ్పేట్ కార్పొరేషన్ 32 డివిజన్లో అందరికి సమానంగా అన్ని విభాగాల అధికారులు సహకరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అర్హులైన అందరికీ లబ్ధిదారులకు అందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల విడుదల చేసిన 89 కోట్ల రూపాయలు రిజిస్ట్రేషన్ నిధులు ఇచ్చినందుకు పారిజాత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులు పలు ప్రశ్నలు అడగగా తన పదవి కాలంలో సమస్యలు లేని కార్పొరేషన్ గా తీర్చిదిద్దినందుకు సంతృప్తిగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, 27వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# కాగితాలకే పరిమితమైన అంజయ్య యాదవ్ అభివృద్ధి

- పనులు చేశామని అబద్దాలు చెప్పడానికి సిగ్గుండాలి
- పదే ళ్లకు ముందు, తరువాత మాజీ ఎమ్మెల్యే ఆస్థి ఎంత
- ఉద్యమకారులపై కేసులు పెట్టిన ఘనత మీదే
- బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 27): నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని, బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు మాట్లాడటానికి కనీసం సిగ్గైనా ఉండాలని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రె స్ నాయకులు పదేళ్ళ బీఆర్ఎస్ పాలనపై విరుచుకు పడ్డారు. మున్సిపాలిటీ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పాలనలో కొత్తూరు నుండి షాద్‌నగర్ ముఖ్య కూడలి వరకు జాతీయ రహదారిని పూర్తి చేసినా కాంట్రాక్టర్లకు చిల్లిగవ్వ చెల్లించలేక పోయారన్నారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు షాద్‌నగర్ ముఖ్య కూడలి నుండి అన్నారం వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ చేస్తామని శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూశారని, వారి గురించి తెలిసిన షాద్‌నగర్ ప్రజలు ఇంటికి సాగనంపారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో దేవాలయాల అభివృద్ధికి, కుల సంఘాల భవన నిర్మాణాలను 2018 నుండి 2023 వరకు ప్రోసీడింగులే ఇచ్చారని, ఎక్కడా నయాపైసా ఖర్చు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన ఏడాదిలోపే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపారని తెలిపారు. పట్టణంలో అడ్డగోలుగా మీషన్ భగీరథ పైప్‌లైన్‌ల ఏర్పాటు జరిగిందని, సగానికి పైగా కాలనీలకు మిషన్ భగీరథ నీరు అందడం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలకు అక్కడ ఉన్న భజన బృందం తానా అంటే తందానా అంటున్నారని విమర్శించారు. ఇక రూ.16 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల తెచ్చామని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు అదెక్కడుందో చూపించాలని అన్నారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ హడావుడి చేయడానికి పాలిటెక్నిక్, ఐటిఐ , వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వంటి బూటకపు మాటలతో కాలం గడిపిందన్నారు. ఆసుపత్రి పనులను ప్రారంబించి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కాంట్రాక్టర్‌కు ఒక్క రూపాయి కూడా చెట్టించని ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు ఇవ్వాల్సిన బిల్లులే 50 వేల కోట్లకు పైగా ఉన్నాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో షాద్‌నగర్‌లో ఉద్యమ కారులను పక్కన పెట్టి అరువు వచ్చిన నేతలను అందలం ఎక్కించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంత మంది ఉద్యమ కారులకు పదవులు ఇచ్చారని ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు ఉద్యమకారులపై మీరు పెట్టించిన అక్ర మ కేసుల చిట్టా మాదగ్గర బద్రంగా ఉందన్నారు. షాద్‌నగర్‌లో 72 మందిపై రౌడీషీట్‌లు నమోదయితే, అందులో బీఆర్ఎస్ పాలించిన పదేళ్ల సమయంలో అయినవే ఎక్కువని తెలిపారు. ఇప్పటికి బీఆర్ఎస్ పార్టీలో 80 శాతం మంది షాద్‌నగర్‌లో గత పాలకులపై అయిష్టంగానే ఉన్నారని, వారి గుండాయిజానికి భయపడి చడీచప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు వసూళ్లంటూ మాట్లాడిన వాఖ్యలను తిప్పి కొడుతూ 2014 కు ముందు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆస్థి ఎంత ,2023 తరువాత ఆయన ఆస్థి విలువ ఎంతో భ హిర్గతం చేయాలన్నారు. వారి హయాంలో వసూళ్ల పర్వం గురించి భహిరంగంగా చర్చిద్దామని సవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం, ఓబీసి అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకుడు గోదా మాదవులు, బుడ్డ నర్సింలు, తెలంగాణ ఉద్యమ కారుడు , కాంగ్రెస్ నాయకుడుదిలీప్ కుమార్, మైనారిటీ నాయకుడు హైదర్ గోరి, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిరేవుల గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : ఎమ్మార్పీఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలను కొనసాగిస్తూనే ఉంటుందని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ అన్నారు. సోమవారం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మంచిరేవుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులు ఆర్.రజనీకాంత్ మాదిగ, అధికార ప్రతినిధి ఏ నర్సింహరావు, మాదిగ ఉపాధ్యక్షులు గునుగుర్తి రత్న మాదిగ, ప్రధాన కార్యదర్శి డప్పు నరేష్ మాదిగ, కార్యదర్శిగా కొత్త శ్రీకాంత్ మాదిగ, కోశాధికారిగా ఎం.శ్రీకాంత్, ప్రచారకార్యదర్శిగా డప్పు సత్యం మాదిగ, కార్యవర్గ సభ్యులుగా పి.రవి మాదిగ, బీ.ప్రదీప్ మాదిగలను ఎన్నుకున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చే ప్రజల అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి

***మొదటిపేజీ తరువాయి...*** అధికారులను ఆదే శించారు. రెవెన్యూ శాఖకు సంబం ధించి 51, ఇతర శాఖలకు సంబం ధించి 16, మొత్తం 67 దరఖస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాల వివరాలు గ్రామ పంచాయతీల వారీగా, మున్సిపాలిటీల వార్డుల వారీగా నమోదు చేయాలన్నారు. రానున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా తరగతులు నిర్వహించేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జిల్లాను ఉత్తమ స్థానంలో నిలిచే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళ్ళన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులందరు సమన్వయంతో పని చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేసినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పట్టించుకోని పంతులమ్మ

## బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘటన




కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 27) : పాఠశాల సమయపాలన కచ్చితంగా పాటించాల్సిన ఉపాధ్యాయులు ఓకింత పట్టించుకోవడం లేదు. కొన్ని పాఠశాలలో ఉదయం ప్రార్ధన సమయం తర్వాత రావడం మద్యాహ్నం 3.30 గంటల లోపే పాఠశాలల నుంచి వెళ్ళి పోవడం నిత్యకృత్యంగా మారినట్లు మండల ప్రజలు కోడై కూస్తున్నారు. సోమవారం కొందుర్గు మండల పరిధిలోని బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాను ఒక్కరే హాజరు కాగా మద్యాహ్నం 3.35 గంటల లోపే పాఠశాలకు తాళం పడింది. పాఠశాలకు వెళ్ళి గమనించిన విషయాన్ని మేజర్ న్యూస్ మండల విద్యాధికారినికి ఫోన్లో సంప్రదించగా పాఠశాలకు ఒక గ్రామస్తుడు మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్నాడని అందుకే ఉపాధ్యాయులు వెళ్ళి పోతున్నారంటూ సమాధానం ఇచ్చింది. పాఠశాలలో ఒక వేళ అలా జరిగితే గ్రామస్తులకు ఈ విషయం తెలియాజేయాల్సి ఉంటుంది కానీ ఉపాధ్యాయులు తమ చేసిన తప్పుకు మరోసాకు వేతకడం.. ఆ విషయాన్ని మండల విద్యాధికారిని సమర్ధించడం గమనార్హం. పాఠశాలలో జరుగుతున్న గ్రామస్తులు సైతం ఒక వేళ మద్యం సేవించి ఎవరైన పాఠశాలకు వచ్చి ఉంటే పరిశీలించాల్సిన అవసరం ఎంతేనా ఉంటుంది. ప్రత్యేక సాక్షులుగా కొంత మంది వృద్ధులు పాఠశాల ఆవరణలో ఉన్నప్పటికి ఉపాధ్యాయురాలు ఈ విధంగా తప్పుడు సమాచారం మండల విద్యాధికారికి చేరవేసి ఉంటుందన్న అనుమానాలు రేకేత్తుతున్నాయి. ఏది ఏమైనా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల తీరుపై నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లికి ఎలుక సాక్ష్యం అన్నట్లుగా కాకుండా గ్రామస్తులు సైతం ఉపాధ్యాయుల తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంటుంది పాథమిక స్థాయిలో విద్యాబుద్దులు సక్రమంగా నేర్పితేనే విద్యార్థులు భవిష్యత్తులో రాణించడానికి అవకాశం ఉంటుంది.

# లక్ష డప్పుల వెయ్యి గొంతుల సభ గోడపత్రిక విడుదల



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 27): ఫిబ్రవరి 7 న హైద్రాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభ లక్ష డప్పుల వెయ్యి గొంతుల సభ గోడపత్రిక విడుదల సోమవారం మండలంలోని గుమ్మడవెల్లిలో విడుదల చేశారు. నేటి మహేశ్వరం మంద కృష్ణ పర్యటనను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకుడు మస్కు మహేష్ కోరారు. కార్యక్రమంలో ఉండేల కిరణ్ కుమార్, నందిగామ మహేందర్, వారణాసి రాజులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ముందే అక్రమ కట్టడం

**మొదటిపేజీ తరువాయి...** గాంధీ పార్కు ముందు ఉన్న న్యూ మీనాక్షీ హోటల్ పక్కన ఓ కమర్శియల్ నిర్మాణం కొనసాగుతుంది. ఈ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. భవన నిర్మాణానికి జి ప్లస్ 3 అంతస్తులకు అనుమతులు పొంది ఏకంగా జి ప్లస్ 4 అంతస్తులు వేయడం గమనార్హం. ముస్సిపల్ కార్యాలయం ముందే అనుమతులకు మించి నిర్మాణం చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని ముస్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏమిటని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే భవన నిర్మాణం ప్రకారం అనుమతులు తీసుకుంటే ముస్సిపల్‌కు కూడా ఆదాయం పెరుగుతుందని పలువురు అంటున్నారు. కాని ఇలాంటి అక్రమ నిర్మాణాలతో ముస్సిపల్ ఆదాయానికి గండీ కొడుతున్నారని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. ఈ నిర్మాణంపై ముస్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్‌ను వివరణ కోరగా అక్రమ నిర్మాణం విషయమై తమ దృష్టికి రాలేదని.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**సామాన్యుడి కాంపౌండ్ కూల్చివేత..** వికారాబాద్‌లో సామాన్యుడికి ఒక న్యాయం.. ఉన్నోడికి ఒక న్యాయం అనే దానికి ఇదే ఉదాహరణ... పట్టణంలోని రామాయ్య గూడ ఎంఐజి కాలనికి చెందిన నర్సిములు అనే వ్యక్తి గతంలో ఇల్లు నిర్మించుకున్నాడు. అయితే ఆ ఇల్లు కాంపౌండ్ వాల్ ఒక ఫీట్ రోడ్డుపై ఉందని ముస్సిపల్ అధికారులు సోమవారం ఆ కాంపౌండ్ వాల్‌ను నేలమట్టం చేశారు. దీంతో స్థానికులు ముస్సిపల్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చేస్తారని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం తప్పు లేనప్పటికి సామాన్యులపై చూపించే ప్రతాపం ఉన్నోడిపై కూడా చూపించాలని తెలుపుతున్నారు. వికారాబాద్ పట్టణంలో అనేక కబ్జాలు, అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికి వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు.

## మూడు చింతలపల్లిలో తందూర్ రెస్టారెంట్ ప్రారంభం



**మొదటిపేజీ తరువాయి...** ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం ద్వారా వ్యాపారంలో మంచి పేరు సంపాదించుకోవచ్చు. ఇలాంటి ఆహార కేంద్రాలు ప్రజల అవసరాలను తీర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని అన్నారు.తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చి, సరసమైన ధరలతో నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి అని పేర్కొన్నారు.రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, సీనియర్ నాయకులు గొన్న మహేందర్ రెడ్డి, హాజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ ముదిన్, తూముకుంట ముస్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల అధ్యక్షులు వైస్ గౌడ్, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అతిధులు రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించకపోవడంపై ఫిర్యాదు



కీసర,మేజర్ న్యూస్(జనవరి,27):మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా వాణి లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రావతి కి సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ సాయి బాబా ఫిర్యాదు చేశారు. కీసర మండల ధమ్మాయి గూడ ముస్సిపాలిటీ లో ఇటీవల విలీనమైన పంచాయతీ లలో గణతంత్ర వేడుకలు నిర్వహించక పోవడంపై యువత, ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డు కార్యాలయం తాళం వేసి ఉండడమే కాకుండా వేడుకల కోసం డెకరేషన్ కూడా లేకపోవడం రాజ్యాంగానికే అవమానమని ఆరోపించారు. అధికారులపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తుడుం శ్రీనివాస్, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఆదర్శ పాలన అందించాము...



**మొదటిపేజీ తరువాయి...** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కు ప్రత్యేక స్థానం ఉండేలా బాధ్యతలు స్వీకరించిన నాడు రాజ్యాంగంపై చేసిన ప్రమాణం మేరకు నిజాయతీగా సభ్యులందరి సహకారంతో పాలన చేశామన్నారు.పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో నగర ప్రజలకు అండగా నిలిచి రెండు పర్యాయాలు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి భరోసా కల్పించామన్నారు. నగరంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచేత్తడంతో అనేక కాలానీలు నీట మునిగిన సందర్భంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోపీర్జాది గూడ, బోడుప్పల్ కార్పొరేషన్లకు ఎస్ఎన్డిపీ ద్వారా రూ.110 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వాతాపూర్ వరకు 4లైన్ల రోడ్డు విస్తరణ కొరకు %ఎవీణాూ% ద్వారా సుమారు రూ.26 కోట్ల నిధులను సమకూర్చుకొని నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు.సుమారు రూ13.5కోట్లతో పీర్జాదిగూడ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేయడం ద్వారా నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు.నగరవాసుల దాహార్తిని తీర్చడం కొరకు గతంలో నిర్మించిన 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లకు అదనంగా సుమారు 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్లు,మంచి నీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్లో నీటి సమస్యకు పరిష్కారం లభించిందని పేద,మధ్యతరగతి మహిళలు,నిరుద్యోగ యువతీయువకుల కోసం సెట్విన్ సెంటర్ ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ పొంది మెరుగైన ఉద్యోగం,స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. రూ.7.5కోట్లతో సమీకృత శాకాహార, మాంసాహార మార్కెట్,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో భాగంగా ఐటీసీ సహకారంలో భాగంగా సుమారు రూ.4.5 కోట్లతో సమీకృత వ్యర్థాల శుద్దీకరణ పార్క్‌ను అభివృద్ధి చేసి తడి,పొడి, హానికారక చెత్తను వేరుచేసి సంపద సృష్టించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సమీకృత హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల వైకుంఠదామం అభివృద్ధిచేసి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపామన్నారు. పార్కుల అభివృద్ధి,సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజి,మంచి నీటి సరఫరా,వీధి దీపాలు, సిసి కెమెరాలు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు,వీధికుక్కల నియంత్రణ కోసం అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ వంటి మెరుగైన మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ నగర పాలక సంస్థగా అవార్డులు దక్కించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్ తరాల పాలకులు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఐదేళ్లు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా.. సమన్వయంతో పాలన సాగించామన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించి నందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్లోనూ.. ప్రజలకు సేవ చేసేందుకు సదా అందుబాటులో ఉంటామన్నారు.

## మూడు చింతలపల్లిలో నేడు ఉచిత వైద్య, రక్తదాన శిబిరం



కామిడి మధుసూదన్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 27): మూడు చింతలపల్లి మండల కేంద్రంలో నేడు కీర్తిశేషులు కామిడి వీరారెడ్డి 22వ వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు కామిడి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పిటల్ అండ్ బ్లడ్ బ్యాంక్, నాగోల్, టిఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## యాడ్గార్ పల్లి సర్వే నెంబర్ 51లో భూ కబ్జా వివాదం : చైర్మన్ సాయిబాబా ఫిర్యాదు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 27):దమ్మైగూడ ముస్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామ పంచాయతీ వార్డు కార్యాలయం సమీపంలో సర్వే నెంబర్ 51లో ఉన్న ప్రభుత్వ భూమి అక్రమంగా కబ్జా చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ భూమి మాజీ మంత్రి మల్లారెడ్డి సిఫార్సుతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ సెంటర్ల నిర్మాణానికి కేటాయించబడింది.అయితే, భూమిని ఆక్రమించి, గ్రానైట్ గోడతో ప్రహరీ నిర్మించి గేటు ఏర్పాటు చేయడంతో వివాదం మరింత ముదిరింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించినప్పటికీ, ఆక్రమణదారులు మళ్లీ గోడను పునర్నిర్మించారు. ఈ వివాదంపై సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ సాయిబాబా ప్రత్యేకంగా స్పందించారు. సోమవారం రోజు జరిగిన ప్రజా వాణి లో ఆయన ఆధారాలతో కూడిన ఫిర్యాదును మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సర్వే నెంబర్ 51లోని భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజా అవసరాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల అండతో భూమిని ఆక్రమించినవారు ప్రభుత్వ నిబంధనలను ధిక్కరించారని, ఇది రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకమని సాయిబాబా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నితీష్ కుమార్ సహా పలువురు ప్రజలు పాల్గొన్నారు.



## పరిగి ముస్సిపల్ స్పెషల్ అధికారిగా అడిషనల్ కలెక్టర్ ఎం. సుధీర్....



పరిగి. మేజర్ న్యూస్ (జనవరి 27). ముస్సిపల్ పాలక వర్గం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ముస్సిపల్ కు ప్రత్యేక అధికారులను కేటాయించారు. ఇందులో భాగంగా పరిగి ముస్సిపల్‌కు ప్రత్యేక అధికారిగా వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడిస్) ఎం. సుధీర్‌ను ప్రభుత్వం నియమించింది. సోమవారం పరిగి ముస్సిపల్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఎం. సుధీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేస్తూ ముఖ్యంగా శానిటేషన్, వీధిదీపాలు, మంచినీటి సరఫరా, రెవెన్యూ విభాగంలో ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ తదితర అంశాలపై ప్రత్యేక చొరవ చూపలని సూచించారు.

## నాగారం ముస్సిపల్ రేషన్ జాబితాలో కోతలు

- అర్హులైన ప్రతిఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలి
- నాగారం ముస్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,27): నాగారం ముస్సిపల్ పరిధిలో రేషన్ కార్డుల లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. గతంలో దరఖాస్తు చేసుకున్న సుమారు 600 మంది లబ్ధిదారుల జాబితా ఎంపిక అయి ఉండగా, ఇంటింటి సర్వే అనంతరం కేవలం 253 మందికి మాత్రమే అర్హత అని అధికారులు ప్రకటించారు. ఈ విషయమై ముస్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, ఇంకా వందలాది అర్హులైన కుటుంబాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. సర్వేలో సరైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో లోపాలున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, నింధించకుండా కార్డులను తొలగించడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు.రేషన్ కార్డుల కోసం ప్రయత్నిస్తున్న పేదలు ప్రభుత్వంపై తమ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “మాకు రేషన్ కార్డులు రాలేదు, మా కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి” అని బాధితులు వాపోయారు.ఈ రేషన్ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ, విద్యుత్ బిల్ మాఫీ, గ్యాస్ సబ్సీడీ, ఇందిరమ్మ ఇల్లు వంటి కీలక సంక్షేమ పథకాలు లభిస్తుండటంతో, ప్రతి కుటుంబానికి ఈ కార్డులు అవసరమని స్థానికులు పేర్కొన్నారు. ఈ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయనే నమ్మకం ఉందని, కానీ వాస్తవంలో పేదల ఆశలు నెరవేరడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకొని, ముస్సిపల్ పేద ప్రజల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ముస్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అన్నారు.

# హలో మాదిగ చలో మహేశ్వరం సభను విజయవంతం చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 27): మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనలు విజయవంతం చేయడం కోసం సోమవారం ఎమ్మార్పీఎస్ మాదిగ ప్రజాప్రతినిలా సమావేశం మహేశ్వరం మండలం ఇంచార్జ్ బక్కని రవి మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎం ఎస్ పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ప్రజాప్రతినిధులు హనుమ గల్లా చంద్రయ్య మాదిగ , ఆనందం మాదిగ, బత్తుల రఘుపతి మాదిగ, బాట సురేష్ మాదిగ, పెంట నోళ్ళ నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావు గల్లా బాబు మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ రాష్ట్ర

**నేడు మహేశ్వరానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ రాక**

కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ... నేడు మహేశ్వరంలో వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా సన్నాహక మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రానున్నారు రంగారెడ్డి జిల్లా అన్ని మండలల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ మాదిగ ప్రజాప్రతిథులు విద్యార్థులు, ఉద్యోగస్తులు మేధావులు అనుబంధం సంఘాల నాయకులు, మండలం ఇంచార్జిలు, మండలం అధ్యక్షులు, సినియర్ నాయకులు అందరూ విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేయాలని ప్రతి మండలం నుండి పెద్ద ఎత్తున డప్పులుతో తరలించే విధంగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.నేడు మహేశ్వరంలో జరగబోయే వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా మహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి వచ్చే ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ (తెల్ల అంగీ, నల్ల పా యింటు ), సంకలో డప్పు వేసుకొని రాగలరు. ఈ కార్యక్రమంలో మనోహర్ మాదిగ,నాని భాను ప్రసాద్ మాదిగ, కృష్ణ,మాదిగ ,సత్యంమాదిగ, మధుకర్‌మాదిగ, నరసింహమాదిగ, జంగయ్యమాదిగ, శేఖర్‌మాదిగ, జంగయ్య మాదిగ, ప్రవీణ్‌మాదిగ, దావీద్‌మాదిగ, రాజు మాదిగ, బాలరాజు మాదిగ, మహేష్ మాదిగ, అర్జున్ మాదిగ, నరసింహ మాదిగ, శంకరయ్య మాదిగ, మల్లేష్ మాదిగ,కుమార్ మాదిగ,యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాలలో పేద ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చారు

**మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 27): గత పది సంవత్సరాలలో పేద ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎన్ని సంక్షేమ పథకాలు అందించారో తెలపాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ప్రశ్నించారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ... ఆదివారం ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అబ్దిదారులకు సంక్షేమ పథకాలు అదించడానికి ఏర్పాటు సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుతోవ పట్టించాడానికి ప్రయత్నం సరికాదన్నారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మంత్రిగా కందుకూరు మండలంలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారని,గ్రామాలలో ఎన్ని డబుల్ బుడ్ రూమ్‌లు పేద ప్రజలకు అందించారు, దళితులకు మూడు ఎకరాల భూమి, బీసీ బంధు, మైనార్టీ బంధు ఎంత అర్హులకు ఇచ్చారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. అర కొర పథకాలు ఏవైనా ఉంటే మీ బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి మయం, లీడర్ల సంపాదన మీద దృష్టి పెట్టారు తప్ప ప్రజల మీదకాదన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు అర్హులైన పేద ప్రజలకు అందిస్తామని ఈసందర్భం జంగారెడ్డి తెలిపారు.



కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి,యూత్ అధ్యక్షులు సౌదపు వెంకటేష్ గౌడ్, మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, మాజీ ఎంపీపీ మహేష్ గౌడ్, నాయకులు డిల్లీ శ్రీధర్, పంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, ఆనేగొని పాండు గౌడ్, బొమ్మకూరి ప్రశాంత్ కుమార్,బుక్క పాండురంగారెడ్డి జగదీష్, ఎలేటి ప్రభాకర్,గడెల అనిల్, బూసరమోని మల్లేష్, బంటారం శ్రీనివాస్, ఎండి మొయినుద్దీన్, అంకగాళ్ల దర్శన్, పాల్గొన్నారు.

## శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 27) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు శ్రీ సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటి అధ్యక్షులుగా కామిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులుగా మునగపాటి మురళి,జనరల్ సెక్రెటరి తన్నీరు నాగేశ్వరరావు (టి. మమత ), కోశాధికారి కోట్ల కీర్తి చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరిగా కె. కేశవులను ఎన్నుకున్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వి.భరత్, ఎస్.ప్రభావతి, ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి, శ్రీశైలం, జనరల్ సెక్రటరీగా రాంప్రకాష్, సెక్రటరీలుగా సాయి, దీక్షిత్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గుర్రంపల్లి జాతర





జిల్లేడుబిచౌదరిగూడ, జనవరి27(మేజర్ న్యూస్): మండల పరిధిలోని గుర్రంపల్లి గుర్రం జాతర నాలుగవ రోజు సోమవారం అంగరంగ వైభోగంగా జరిగింది. జాతర నాలుగు రోజుల పాటు జరుపుకుంటారు. తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పలు కార్య క్రమాలు నిర్వహించారు. కావాలి నిర్వహించి గుర్రం ను పూలతో అలంకరించి మొ క్కులు చెల్లించుకున్నారు. వీరన్నపేట, జిల్లేడు, చౌదరి గూడ,పెద్ద ఎల్కిచర్ల, కాసు లాబాద్, ఎదిర, పీర్జాపూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగా కుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ విజయ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్వ హకులు కాంగారి జగదీశ్వర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డిలు ఏర్పాట్లు చేశారు. ఉత్సవంలో మాజీ సర్పంచ్ బండి నిర్మల, గూడూరు పెద్ద రాంరెడ్డి, పెద్ద కుర్వ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పులుమద్ది గోపాల్, బండి లక్ష్మి నారాయణ, బండి ఈశ్వరయ్య పాల్గొన్నారు.



## ప్రత్యేక అధికారిగా జె. శ్రీనివాస్‌రావుకి అభినందనలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27): మణికొండ మున్సి పల్ లోని మున్సిపల్ కార్యా లయం ప్రత్యేక అధి కారిగా జె. శ్రీని వాస్‌రావు నియమితులు కావడంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అధికారిని సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.బీరప్ప, కె. శ్రీనివాస్‌రెడ్డి, బి. రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ రెడ్డి పౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27): మణికొండ మున్సిపల్‌లోని నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని మణికొండ రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిధిలుగా కొండకల్ నరేంద ర్‌రెడ్డి, కొండకల్ రామక్రిష్ణారెడ్డి, బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి, బి. సురేష్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఎప్ అధ్యక్షులు కూచికుల్ల నరేందర్‌రెడ్డి, కార్యదర్శి కందాడ శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి ఏ. శ్రీపతిరెడ్డి, మెంబర్స్ ఎస్. రామసుబ్బారెడ్డి, కె. శరత్‌రెడ్డి, ఉంద్యాల బాల్‌రెడ్డి, కె. రామ్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, కిషన్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, ఏ. కృపాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుభాష్‌చంద్రారెడ్డి, యన్. నారాయణరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, గణేష్‌ఎడ్డి, స్వాతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజన ప్లేట్స్ అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27): చేవెళ్లలోని శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని అవుసుల ప్రేమ్‌కుమార్‌చారి తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. తనవంతు సహకారంగా చేవెళ్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు ప్లేట్, గ్లాస్‌లను అందించారు. ప్రస్తుత సమాజంలో విద్యాఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు చిన్న సహకారం అందించడం పూర్వజన్మసుకృతమన్నారు. ఈ అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శెట్టిపల్లి శ్రీశ్రీ అలర్ మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27 ) ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ అల్లర్ మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల ఫిబ్రవరి 2 - 2 - 25 నుంచి 6 - 2 - 25 తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో శెట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆలయ కమిటీ సమస్త భక్త బృందం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా నాలుగవ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను యువకులకు వచ్చేనెల ఫిబ్రవరి 3, 4, 5 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని టోర్నమెంట్ ప్రారంభానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం తెలిపారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్. గ్రామస్తులు. బుచ్చయ్య .జంగయ్య గౌడ్ రవి. నరేష్ .వంశీ .వెంకటేష్ జంగా చారి .తదితరులు ఉన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే...

• తాండూర్ రూరల్ సీఐ నాగేష్

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 27)॰ మండలం వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరి హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని హైదరాబాదు లోడ్ మార్గంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 33వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రంక్ అండ్ డ్రైవ్,హెల్మెట్ ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్,రాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,డ్రగ్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించిన తాండూరు రూరల్ సీఐ నగేష్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలతో పాటు చర్యలు తప్పవన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించరాదని, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారితో పాటు ఇతరులు




ప్రమాదాలకు గురవుతారని వివరించారు. ముఖ్యంగా పెద్దలు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వొద్దన్నారు. వాహనాలకు నంబర్లు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు,వాహనదారులు కూడళ్ల వద్ద రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎలాంటి సూచికలు లేకుండా అకస్మాత్తుగా వాహనాలను ఇతర రూట్లోకి మళ్లించడం.. రోడ్డు పక్కన నిలపడం ప్రమాదాలకు కారణమన్నారు. కొత్త ట్రాఫిక్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రదర్శించిన కళాబృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి అభినందనల వెల్లువ...



కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి అబినందనలు తెలుపుతున్న
మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి బృందం



కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి అబినందనలు తెలుపుతున్న
కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 27):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కమిషనర్ విభాగంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కమిషనర్ టిఎస్ఎన్ త్రిలేశ్వర్ రావు ఉత్తమ కమిషనర్‌గా ఎంపికైన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు,మాజీ మేయర్లు, మాజీ డిప్యూటి మేయర్లు, మాజీ కార్పోరేటర్లు,సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, అమర్ సింగ్, మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పోరేటర్లు, నాయకులు ఈశ్వర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# బోడుప్పల్,పీర్జాదిగూడ, పోచారం స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్ రెడ్డి...

పీర్జాదిగూడ కార్యాలయంలో సోమవారం భాద్యతలు స్వీకరణ



స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్లు

మేడిపల్లి,మేజర్ న్యూస్ (జనవరి27):రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలకవర్గం పదవి కాలంలో ఈ నెల 26తో ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలనను ప్రారంభించింది. జంట కార్పొరేషన్లు బోడుప్పల్, పీర్జాదిగూడతో పాటు పోచారం మున్సిపాలిటీకి మూసి రిజర్వాయర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో ఈ మేరకు సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్లు త్రిలేశ్వర్ రావు, జి.రామలింగం,కె.వీరా రెడ్డి మున్సిపల్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి పట్టుదలతో ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలి

– అంజని స్కూల్ చైర్మన్,
ఎస్వైఆర్ ఫౌండేష్ ప్రధాన కార్యదర్శి
సామల సందీప్ రెడ్డి



రూ.50వేల చెక్కును అందజేస్తున్న అంజని స్కూల్ చైర్మన్,
ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) : ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలని అంజని స్కూల్ చైర్మన్, ఎస్వైఆర్ ఫౌండేష్న్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి పరిధిలోని అంజని స్కూల్ 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలో 10/10 జిపిఎ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని చింతలపూడి చందన తండ్రి శ్రీధర్‌కు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నత చదువుల నిమిత్తం ఎస్వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేలు చెక్కును ఆర్థిక సహాయం స్కూల్ చైర్మన్ సామల సందీన్ రెడ్డి అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో ఉపాధ్యయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని, ఏ రోజు వర్క్ ఆ రోజే చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖారాలను చేరుకోవాలని అన్నారు. చదువులలో ఉత్తమ ప్రతిభ చూపే పేద విద్యార్థులకు ఎస్వైఆర్ ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఏడాది ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు తమవంతు సహకారం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ పురపాలక సంఘం
# పాలకవర్గానికి వీడ్కోలు

• ఎంపీ ఈటెల ముఖ్యఅతిథిగా హాజరు.. పాలకవర్గానికి సన్మానం



ఘట్‌కేసర్,మేజర్‌న్యూస్(జనవరి,27): ఘట్‌కేసర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సభను చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్‌లో మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై పదవి కాలం పూర్తి చేసుకున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు, కోఆప్షన్‌సభ్యులను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌గుప్త, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధ్యే ప్రభుత్వ లక్ష్యం

• ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన
ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న దృశ్యం.

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 27)॰ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేయడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ వ్యవసాయాన్ని పండగల మారుస్తుందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రత్యేక అధికారిని డిపిఓ జయసుధ ఆర్డిఓ వాసు చంద్ర తాసిల్దార్ భరత్ కుమార్ ఎంపీడీవో పాండు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం రఘునాథ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాములు అజీమ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



కొడంగల్, జనవరి 27 (మేజర్ న్యూస్): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అందించినట్లు ఎస్ఐ జీవి.సత్యనారాయణ తెలిపారు. తాండూర్ మండలానికి చెందిన మొగిలి కిష్టప్ప తన ఫోన్ పోయిందని ఇటీవలే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ యాప్ ద్వారా దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మున్సిపాలిటీ ప్రజలకు సదా కృతజ్ఞుడై ఉంటాను

- మొట్టమొదటి చైర్మన్‌గా అవకాశం గొప్ప గౌరవం
- నాలుగు సంవత్సరాలు తొమ్మిది నెలలపాటు ప్రజలకు సేవ చేశాను
- భారత రాజ్యాంగం అందించిన గొప్ప గౌరవం
- ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు
- మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి27): తుక్కుగూడ మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్మన్‌గా గత నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాటు ప్రజలకు సేవలందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని, భారత రాజ్యాంగ పరిధిలో ఈ మహత్తరమైన అవకాశం ద్వారా.. ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించినందుకు, ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరికీ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తుక్కుగూడ మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్మన్‌గా సేవలు అందించిన కాంటేకార్ మధుమోహన్ తెలిపారు.సోమవారం నాలుగు సంవత్సరాలకు పైగా చైర్మన్‌గా అభివృద్ధిపై పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర రాకీయాల్లోనే తుక్కుగూడ మున్సిపాలిటీ మొదటి చైర్మన్ ఎన్నిక ఒక సంచలనంగా, చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందన్నారు. ఒక బీసీ వర్గానికి చెందిన మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మొదటి ఎన్నికల్లోనే రావిర్యాల రెండో వార్డు ప్రజలు ఆదరించి ఘనవిజయాన్ని అందించారని తెలిపారు. తనను మొదటిసారి గెలిపించిన రెండో వార్డు ప్రజలకు, తనకు చైర్మన్‌గా సేవలందించే భాగ్యం, అవకాశమిచ్చిన తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు జీవితాంతం సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు.

రాష్ట్ర రాజకీయరంగానికి చెందిన అతిరథ మహారథులైన ఆనాటి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , రాజ్యసభ సభ్యులు కే. కేశవ రావు, తెలంగాణ రాష్ట్ర మాజీ హోం మంత్రి, ఎమ్మెల్సీ శ్రీ నాయి నరసింహారెడ్డి , టీచర్ ఎమ్మెల్సీ శ్రీ జనార్ధన్ రెడ్డి , ఎమ్మెల్సీ శ్రీ ఎగ్గె మల్లేశం ఆనాడు ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా తనకు మద్దతుగా ఓటువేసి.. రాజ్యాంగబద్ధమైన చైర్మన్ పదవిలో కూర్చోవడానికి వీలు కల్పించారని, ఇందులో కీలక పాత్ర పోషించిన ఆ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఇండిపెండెంట్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన తనకు అండగా నిలిచి.. తాను గెలువడంలో అలుపెరగని కృషి చేసిన తన మిత్రులందరికీ ఈ సందర్భంగా మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా గడిచిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్‌గా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం తన పరిధిలో అలుపెరుగని కృషి జరిపానని చైర్మన్ తెలిపారు. చైర్మన్‌గా తన ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అంతటా అన్ని వార్డుల్లోనూ వ్యక్తిగత రాగద్వేషాలకు, రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టామని, తన హయాంలో దాదాపు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అంతగా చేయూత లేకపోయినా దాదాపు మున్సిపాలిటీ బడ్జెట్‌తోనే అన్ని వార్డుల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

రాజకీయాల్లోకి వచ్చిన తొలి ప్రయత్నంలో ఉన్నతమైన తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ పదవి నిర్వహించడంలో కమిషనర్లు శ్రీజ్ఞానేశ్వర్, వెంకటరామ్ , ఇతర అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, కౌన్సిల్‌లో సహ మిత్రులైన కౌన్సిలర్లు అండదండగా నిలిచారని, అధికార యంత్రాంగం, కౌన్సిలర్ల సహకారంతో తన హయాంలో మున్సిపాలిటీ అంతటా సమగ్రంగా అభివృద్ధి చెందేలా నిధులు పంపిణీ చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు.

★అభివృద్ధికి పెద్దపీట వేసాం★

రాజకీయంగా భిన్న మార్గాలలో ఉన్నప్పటికీ తుక్కుగూడ మున్సిపాలిటీ తొలి పాలకమండలిగా తామంతా ప్రజాసేవకు కట్టుబడి పని చేశామని, రాజకీయంగా కొన్ని అనివార్య నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పటికీ అభివృద్ధి,ప్రజాసేవ విషయంలో తామంతా అంకితభావంతో పనిచేశామని మధుమోహన్ తెలిపారు. రాజకీయ రంగంలో ఎన్నో పెను మార్పులు, సవాళ్లు ఎదురవుతూనే ఉంటాయని, ఏదిఏమైనా అంతిమంగా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే అంకిత భావంతో నాయకులు పనిచేయాలని, తమను గెలిపించిన ప్రజలకు నాయకులు సదా కృతజ్ఞులై ఉండాలని అభిలషించారు.

రాజకీయ రంగమంటనే ప్రజలకు సేవ చేసే నిస్వార్థ సేవా రంగమని, ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు, సమాజ అభివృద్ధికి రాజకీయ రంగమే కీలకమని, సామాన్యులకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి యువత రావాలని, తాను కూడా ఆ దిశగానే కృషి చేశానని మాజీ చైర్మన్ తెలిపారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ 'విశ్వగురు'గా ఉన్నతస్థానంలో నిలుపడమే లక్ష్యంగా పనిచేస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆయన స్ఫూర్తిని, సేవాదృక్పథాన్ని అందిపుచ్చుకొని తామంతా రాజకీయాల్లో ప్రజాసేవకు పునరంకితం అవుతున్నామని ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు.

# సామ రెసిడెన్సి కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 27) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్న గూడ లోని సామ రెసిడెన్సి కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు డి. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి పగిళ్ల శ్రీను, ట్రెజరర్ సుదర్శన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా యాదయ్య, ఆనంద్ రెడ్డి, శ్రీను, మహిపాల్ రెడ్డి, చంద్ర శేఖర్ రాజు లతో పాటు కౌన్సిల్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.

## శ్రీరుద్ర శత చండీయాగంలో మాజీ మంత్రులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 27): కందుకూరు మండలంలోని దాసర్లపల్లిలో బహ్మశ్రీ వేద రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ రుద్ర సహిత శత చండీ యాగం, పూజలు వైభవంగా జరుగుతున్నాయి.రెండవ రోజు సోమవారం 108 యజ్ఞ గుండములతో శత చండీ యాగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీర్ హరీష్ రావు, సబితాఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పా నాయకులు సురసాని సురేందర్‌రెడ్డి, గణేష్ రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, చంద్రశేఖర్, తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, బాలమణి అశోక్, లక్ష్మీనర్సింహారెడ్డి, ఆనేగౌని అంజయ్య గౌడ్, జయేందర్ ముదిరాజ్, పొట్టి ఆనంద్, బర్కం వెంకటేష్, దీక్షిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణను సన్మానించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27)ః ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంతో సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, దళితమోర్చా మండల అధ్యక్షులు ఆశోక్, నాయకులు అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మిట్టు, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# జంగయ్యాయాదవ్ మృతి తీరనిలోటు - నివాళ్ళు అర్పించిన పలువురు నేతలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 27) : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఇటమోని నిర్మల భర్త ఇటమోని జంగయ్యాయాదవ్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. జంగయ్యాయాదవ్ మృతి విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర మీషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, డాక్టర్ ఉప్పల అఖిల్, పిఏసిఎస్ చైర్మెన్ గట్టలకేశవరెడ్డి, మాజీ జడ్పిటీసీ పద్మ నర్సింహ్మా ముదిరాజ్, మాజీ ఎంపిపిలు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మదేవి రఘురాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, సోమవారం మండల కేంద్రానికి చేరుకొని జంగయ్య భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జంగయ్యాయదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తు వారి కుటుంబ సభ్యులకు తమ పరగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అందరితో కలుపూగోలుగా ఉండే జంగయ్యాయాదవ్ హఠాత్ మృతి ప్రతి ఒక్కరికి భాదాకరం అన్నారు. అతని మృతి వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ నాలాపూరం శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మా, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లుగౌడ్, రాములు, సుధాకర్‌రెడ్డి, తుమ్మ నర్సింహ్మా, రవీందర్‌యాదవ్, రాజురెడ్డి, బోళ్ళ





యాదగిరి, జోతయ్య, వెంకటయ్య, పాండుయాదవ్, మల్లేష్, నూకం శేఖర్‌ముదిరాజ్, రఘుపతినాయక్, దేవులానాయక్, లక్ష్మణ్‌నాయక్, వివిధ గ్రామాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# నూతనంగా భాద్యతలు చెపట్టిన జె. శ్రీనివాస్‌రావుకు శుభాకాంక్షలు..



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక అధికారిగా జె. శ్రీనివాస్‌రావు నియమితులు కావడంతో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేయడంతో భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌కమిషనర్ వివిధ సెక్షన్‌ల అధికారులచే సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ వార్డులలో పారిశుద్ద పనుల నిర్వహణ మరియు ట్రేడ్ లైసెన్సుల జారీ, ఎల్‌ఆర్‌ఎస్ సర్వే, బ్యాంక్ లీకేజ్ మరియు నూతన సంఘాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డిప్యూటి ఈఈ. శివసాయి, ఏఈఈ. సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు కందుకూరు పర్యటనలో భాగంగా సోమవారం ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ,మాజీ సర్పంచ్ జంగయ్య, శ్రీను, అరుణ్, మహేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



మేజర్‌న్యూస్, కందుకూరు

# పోచారం మున్సిపాటీనీ రూ.63 కోట్లతో అభివృద్ధి

● పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి ● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) : ఐదేళ్లలో పోచారం మున్సిపాలిటీలో రూ.63 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బస్తీ దవకానాలు, డ్వాక్రా భవనాలు, మహిళా భవనాలు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, పార్కులు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ముఖ్యంగా సానిటేషన్ లో ప్రత్యేక శ్రద్ధ వహించామని దింతో గ్రీనరీలో రాష్ట్రస్థాయి మొదటి బహుమతి వచ్చిందని తెలిపారు. పోచారం మున్సిపాలిటీలో మూడు 20లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులు వచ్చాయని తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేసి మేడ్చల్ జిల్లాలో ఆదర్శ మున్సిపాలి టీగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ప్రజా సేవలో అయిదేళ్లు విజయవంతగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన ప్రజలకు, అధికా రులకు, కార్మికులకు, మీడియా మిత్రలకు, వివిధ పార్టీల నాయకులకు, యువజన సంఘాల నాయకులకు, అభివృద్ధికి సహకరించి కలసి వచ్చిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27)**ః ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 3 నుండి 22వ తేదీ వరకు చేపట్టే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వృత్తి విద్య మొదటి సంవత్సరంలో 797 మంది, రెండవ సంవత్సరం 1336 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నట్లు అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరంలో 3782 మంది జనరల్ కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగానే చూసుకోవాలని అలాగే పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను సకాలంలో నడిపించాలని ఆర్టీసీ అధికారులకు ఆయన సూచించారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, డిఈసి నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సురేష్, డిఎంహెచ్ఓ, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్‌కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

# బీసీ ఎస్సీ స్మశాన వాటికల అభివృద్ధికి సహకరించండి

● నిధుల కోసం ప్రజాప్రతినిధులు అధికారులతో కొట్లాడుదాం ● యువకులు కుల సంఘాల పెద్దలు ముందుకు రండి ● ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి అడుగులు వేద్దాం ● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ పిలుపు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 27)ః తాండూరు పట్టణంలో ఉన్న బిసి ఎస్సీల స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు యువత కుల సంఘాల పెద్దలు ముందుకు రావాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం పాత తాండూర్ లో బీసీల స్మశాన వాటిక సీతారాంపేట్‌లో ఉన్న ఎస్సీల స్మశాన వాటికను యువ నాయకులతో వెళ్లి సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ... తాండూర్ లో పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న బీసీ స్మశాన వాటిక పాత తాండూర్ బోనమ్మ గుడి దగ్గర ఉన్న బీసీ స్మశాన వాటిక సీతారాంపేట్ ఎస్సీల స్మశాన వాటిక అభివృద్ధికి స్పందించి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు కూడా స్మశానవాటికల్లో నెల కొన్న సమస్యలను వచ్చి చూసి తెలుసుకోవాలని కోరారు తెలంగాణ ప్రాంతంలో చాలాచోట్ల వైకుంఠ దామాలు శుభ్రంగా అన్ని వసతులతో ఉన్నాయని తాండూరు పట్టణంలో మాత్రం స్మశాన వాటికలను అడిగే నాథుడే లేకుండా పోయారని ఇప్పటికైనా తాండూర్ యువత కుల సంఘాల పెద్దలు కలసి వస్తే ఒక ప్రణాళిక ప్రకారం కార్యచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు తెచ్చుకుందామని రాజ్ కుమార్ కోరారు స్మశాన వాటిక సందర్శించిన వారిలో ఎర్రం శ్రీధర్ రాము ముదిరాజ్ అశోక్ గిరిజపురం రమేష్ జుంటుపల్లి వెంకట్ దుబాయ్ వెంకట్ శ్రీనివాస్ శివకుమార్ తదితరులు ఉన్నారు.



స్మశాన వాటికలను పరిశీలిస్తున్న రాజ్ కుమార్

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు

వైటెక్ సంస్థ డైరెక్టర్లు సంతోష్, విభూతి సంజీవయ్య

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 27)ః చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని వైటెక్ సంస్థ డైరెక్టర్లు సంతోష్, విభూతి సంజీవయ్య పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని కంకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థ వారు 6-కంప్యూటర్లు 500-లీటర్ల వాటర్ ప్యూరిఫైయర్ 1-ఎల్ఈడి టీవీను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. విద్యార్థుకు పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు విద్యార్థులకు టెక్నాలజీతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయు లకు సూచించారు విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలన్నారు ముఖ్యంగా విద్యార్థులకు క్రమశిక్షణ సమాజం పట్ల అవగాహన సత్ప్రవర్తన పెద్దలను గౌరవించడం నేర్పించాలని కోరారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప లక్ష్మణ్ లు వైటెక్ సంస్థ వారికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రవీందర్ శివకుమార్ వేణు కుమార్, రాజన్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

● కొడంగల్ ఎస్ఐ జీవి. సత్యనారాయణ



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీసుల బైక్ ర్యాలీ

కొడంగల్, జనవరి 27 (మేజర్‌న్యూస్): వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కొడంగల్ ఎస్ఐ జీవి.సత్యనారాయణ అన్నారు. 33వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొడంగల్‌లో పోలీసు సిబ్బందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మట్ ధరించాలని సూచించారు. వాహనదా రులు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనాలు నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం అనర్థదాయకమని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సీపీస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యుపిఎస్‌ను వ్యతిరేకిస్తూ పిఆర్టియు టిఎస్ యాలాల మండల శాఖ ఎమ్మార్వోకు వినతిపత్రం

● అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి : సీహెచ్ రాములు



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 27)ః మండలం కేంద్రంలో పిఆర్టియు రాష్ట్ర,జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం సీపీస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యుపిఎస్‌ను వ్యతిరేకిస్తూ మధ్యాహ్నం భోజన విరామ సమయంలో యాలాల మండల కేంద్రములో స్థానిక తహశీల్దారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మొగులయ్య, మహేష్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ చారి, షైక్ అహ్మద్, గులాబ్ సింగ్, రవీంద్రనాథ్ మండల కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, షఫీ, ఎల్లయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

చేసిన మాజీ సర్పంచ్ టి. అనంతయ్య



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 27)ః బాస్ పల్లి గ్రామంలోని గొల్ల డాకమ్మా గత కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొని కోలుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ దరఖాస్తు చేయడం జరిగింది. సీఎంఆర్ ఎఫ్ క్రింద మంజూరైన రూ.42000 నలభై రెండు వేయిల చెక్కును డాకమ్మా కొడుకు అయినా క్రిష్టయ్య కి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులందరి సమక్షంలో మాజీ సర్పంచ్ టీ. అనంత య్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. కృష్ణ,మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియ అంజల య్య, శంకర్,టీ.వెంకటయ్య, మేకల శ్రీనివాస్, ఎం. నర్సింలు, తలారినరేష్ , పవన్, మైపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2 నుండి 6వరకు శెట్టిపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### - ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



వివరాలు వెల్లడిస్తున్న మాజీ సర్పంచ్ దంపతులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27) ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 2 నుండి 6 వరకు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ ఏగిరిశెట్టి గోదాదేవి సత్యం తెలిపారు. నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆయన వివరించారు. కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందిన బ్రహ్మోత్సవాలలో గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు ఆయన చెప్పారు. ఉత్సవాలలో భాగంగా ఫిబ్రవరి రెండో తేదీన గణపతి పూజ, అంకురార్పణం, అభిషేకం, మూడో తేదీన మధ్యాహ్నం



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శెట్టిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం.

వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం, సామూహిక కుంకుమార్చన నాలుగో తేదీన తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం, ఐదో తేదీన చక్రతీర్థం, దేవత ఉద్వాసన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా రెండవ తేదీ నుండి 5వ తేదీ వరకు రాత్రి వీర బ్రహ్మంగారి నాటకోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను యువకులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 300 రూపాయలు చెల్లించి తమ జట్ల వివరాలను నమోదు చేసుకోవాలని పోటీలలో విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా 20,116 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 10, 116 రూపాయలు, తృతీయ బహుమతిగా 5,116 రూపాయలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# బీజేఎంసీ ప్రత్యేక అధికారిగా పి.శ్రీధర్ బాధ్యతల స్వీకరణ




ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యాలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతామని కార్పోరేషన్‌ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ వివరించారు. సోమవారం కార్పోరేషన్ ప్రత్యేక అధికారిగా పి.శ్రీధర్ నియమితులు కావడంతో కమిషనర్ పి.శ్రీధర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ వివిధ సెక్షన్ అధికారులను,సెక్షన్ అసిస్టెంట్లను, వార్డు అధికారులను, సిబ్బందిని ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. ఈ మేరకు అభివృద్ధిపై అధికారితో చర్చించారు. అందులో భాగంగా పారిశుద్ధ్య పనుల నిర్వాహణ , ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్, సర్వే, అడ్వర్టైజ్‌మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్, ఆన్ అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ వసూలు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు, వన మహోత్సవంలో గల టార్గెట్ల ప్రకారం నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ



నిర్వాహణ, రాబోవు సంవత్సరంలో వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు, రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు విడుదల, కోర్టు కేసులు, అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్, చెల్లింపులు, ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి స్కీమ్, వివిధ టార్గెట్లు, నూతన సంఘాల ఏర్పాటుపై ప్రధానంగా చర్చించారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. స్థానికంగా అభివృద్ధికి వెనుకాడకుండా పని చేస్తామని వివరించారు.

# 4 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ సుధీర్



కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతి నిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27)ః జిల్లాలో మున్సిపాలిటి పాలక మండలి కాల పరిమితి ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉండే నాలుగు మున్సిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్ ను ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది. నేడు (సోమవారము) కలెక్టరేట్‌లో కార్యాలయము తన చాంబర్‌లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిని కలిసి పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు.

# ప్రజా వాణికి 110 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27)ః ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలు నందు ప్రజల వద్ద నుండి ఆసరా పెన్షన్, భూ సమస్యలు, ఇతర సమస్య లపై (110) ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా మీ పరిదిలో ఉన్న మేరకు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్‌డిఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా వాసికి ఉత్తమ అవార్డు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27)ః వికారాబాద్ జిల్లా వాసికి హైదరాబాద్ లో అవార్డులు వరించాయి. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారులకు ఉత్తమ అవార్డులు అందించడం ఆనవాయితీ ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా సర్వే అధికారి వి శ్రీరామ్ చేతుల మీదుగా బెస్ట్ సర్వేయర్ అవార్డ్ అరిగే సుధాకర్ అందుకున్నారు. ఇంతకుముందు వికారాబాద్ జిల్లాలో కూడా అనేక అవార్డులు తీసుకొని ఉద్యోగరీత్యా బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లి సర్వే బాధ్యతలు వహిస్తున్నారు. అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ తురిశెట్టి చేతుల మీదుగా ప్రశాంత పత్రాలు అందజేశారన్నారు.



అవార్డును అందుకుంటున్న దృశ్యం

# విద్యార్థులకు అల్పాహారం...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27)ః మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులకు సాయంత్రం అదనపు తరగతులు ప్రారంభం అవుతుండడంతో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయంత్రం అల్పాహారంపై గ్రామ పెద్దలు, మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయగా విఆర్4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు సారద్యంలో అవసరాన్ని బట్టి అల్పాహారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం, ట్రస్టు కోశాధికారి దిలిప్ కక్కడ, గొల్డెన్ ఓరియల్ అపార్ట్‌మెంట్ నుండి సుబ్రమణ్యం, నరసింహ, మురళిరావు, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ర్యాజంగంతో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి

# బీజం వేసింది అంబేద్కర్

### - బద్దం జగన్ మోహన్ రెడ్డి



జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న బద్దం జగన్ మోహన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (జనవరి 27): రాజ్యంగ నిర్మాణంతో దేశంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతికి బీజం వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి ఎంఎస్ఆర్ కాలనీలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పేదలు ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో పరిణితి సాధించేలా భీంరావు అంబేద్కర్ రూపొందించిన రాజ్యంగం అమలులోకి వచ్చిన జనవరి 26ను జాతిప్రజలంతా ప్రతియోటా పండుగలా జరుపుకుంటు న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, రౌతు రామారావు, ప్రవీణ్ రావు, సర్దార్, శేషరావు, సాదిక్, శ్రీనివాస్ రెడ్డి, అంజనేయులు, నాసిర్ ఖాన్, కాలనీ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీ...

### ● తాళం వేసి ఉన్న ఇంటి తాళం విరగొట్టి ఆరు తులాల బంగారం అపహరణ...



పరిగి.మేజర్ (జనవరి 27): పరిగి మున్సిపల్ పట్టణంలోని శాంతినగర్ కాలనిలో పట్టపగలే చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన దోమ సత్యనారయణ ఇంట్లో ఎవ్వరూ లేని సమయం చూసి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి తాళం విడగొట్టి ఇంట్లో ఉన్న బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారం చోరీ చేశారు. ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# తాండూరు మండలంలో ఇందిరమ్మ పథకాల కింద 5,808 దరఖాస్తులు

**● రైతు భరోసా కింద 179, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 848,రేషన్ కార్డులకు 3,276, ఇందిరమ్మ ఇళ్లు 1505 దరఖాస్తులు ● తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్**

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27):తాండూరు మండలంలో ప్రజాపాలన కింద 33 గ్రామపంచాయతీల్లో ఈనెల 21వతేదీ నుంచి ఆయా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందిరమ్మ పథకాలకు సంబంధించి 5,808 దరఖాస్తులు అందాయని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. అల్లాపూర్‌లో 274, అంతారంలో 321, అంతారం తండాలలో 103, బెల్కటూర్ లో 241,బిజ్వార్-51, చంద్రవంచ 103, చెనిగేష్పర్-224, చెంగోల్-277, చింతామణిపట్నం 122, చిట్టిఘనాపూర్-75, వీరెశెట్టిపల్లి-34, ఎల్మకన్నె 123, గోనూరు-145, గౌతాపూర్ 263, ఉద్దండాపూర్ 133, గుంతబాస్పల్లి 52, ఐనెల్లి 137,



జినుగుర్తి 248, కరన్కోట్ 600, ఖాంజాపూర్-104, కోటబాస్పల్లి 424, కొత్లాపూర్ 198, మల్కాపూర్ 210, మిట్టబాస్పల్లి-185, నారాయణపూర్ 220, ఓగీపూర్ 181, పర్వతాపూర్ 117, రాంపూర్ మీదితండా 46, సంగెంకలాన్-135, సంకిరెడ్డిపల్లి 936, సిరిగిరిపేట్ 224, ఉద్దండాపూర్ 70, వీరారెడ్డిపల్లి 72,మొత్తం 5, 808 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో పేర్కొన్నారు. వీటిలో రైతు భరోసా కింద 119, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 848, రేషన్ కార్డులు 3,276, ఇందిరమ్మ ఇళ్లు 1505 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు. ఈ దరఖాస్తులు 21వ తేదీ నుంచి 24వ తేదీల్లో ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సమావేశాల్లో అందినట్లు పేర్కొన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తెలిపారు.

# హెచ్ఎండిఏలో అక్రమాలు అరికట్టాలి : బిజెపి డిమాండ్

**● రైతులకు అనుకూలంగా హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ పునర్ సమీక్ష చేయాలి : మల్లా రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 27)ః మేడ్చల్ అర్బన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లా రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన హెచ్ఎండిఏ పరిధిలో అనేక సమస్యలు, లోపాలను ఆయన వివరించారు. హెచ్ఎండిఏ పరిధిలో 7257 చ.కి.మీ. విస్తీర్ణంలో 65 మండలాలు, 849 గ్రామాలు కలిగి ఉన్నాయి. కాలక్రమేణా కొన్ని గ్రామాలు మున్సిపాలిటీలుగా మారినా అభివృద్ధి మాత్రం ప్రణాళికాబద్ధంగా జరుగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలు నియంత్రణలో లేకపోవడం, నిర్మాణ అనుమతుల జాప్యం, స్థానిక సంస్థలతో సమన్వయం లేకపోవడం అభివృద్ధిలో ప్రధాన ఆటంకాలుగా అభివర్ణించారు. మాస్టర్ ప్లాన్ ను పునర్ సమీక్షించి రైతులకు అనుకూలంగా జోన్లను నిర్ణయించాలని, ఐదు ఎకరాల లోపు భూములున్న రైతులకు జోన్ల మార్పిడీ సులభతరం చేయాలని, రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములను రెసిడెన్షియల్ జోన్లుగా మార్చి అభివృద్ధిని ప్రోత్సహించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రైలు మార్గాల నిర్మాణం, రోడ్డు మరమ్మత్తులు, బ్రిడ్జిలు, విద్యుత్ లైట్లు వంటి వసతులను అందుబాటులోకి తేవాలని, సర్వీస్ రోడ్ల మరమ్మత్తులు, స్పీడ్



బ్రేకర్ల సరి కూర్పు చేయాలని సూచించారు. హెచ్ఎండిఏ పరిధిలో కన్జర్వేషన్ జోన్లలో ఉన్న 50,000 మందికి పైగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, సొంత భూముల్లో నివాసాలు నిర్మించడానికి కూడా అనుమతులు లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. బిజెపి డిమాండ్ ప్రకారం, రైతుల భూములకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, హెచ్ఎండిఏలో అక్రమాలు అరికట్టి అభివృద్ధిని క్రమబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోనే మల్లారెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్యాం రావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రామచంద్ర రెడ్డి, దుండిగల్ మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన పోచారం మున్సిపల్ కౌన్సిల్ తాజా మాజీ సభ్యులు



ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలసిన బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.



ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలసిన బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) :** ఐదు సంవత్సరాల తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న పోచారం మున్సిపాలిటీ కౌన్సిల్ పాలకవర్గం సోమవారం తాజా మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలను తాజ మాజీ కౌన్సిలర్లతో కలసి మర్యాదపూర్వకంగా వారి నివాసాలల్లో కలిశారు. పోచారం మున్సిపాలిటీని అని రంగాలలో అభివృద్ధి బాటలో నడపి ఆదర్శంగా నిలిపిన కౌన్సిల్ సభ్యులను ఈ మేరకు వారు అభినందించారు. పదవితో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఇరువురు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, చింతల రాజశేఖర్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రి కాశయ్య, బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బవతని నరసింహ, ఆకిటి బాల్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్, మోటుపల్లి శ్రీనివాస్, అక్రమ్ అలీ, దాసరి శంకర్, మీపాల రాజేష్, మీసాల కృష్ణ, రామకృష్ణ చారి, రాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**శ్రీ రామలింగేశ్వర కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరి**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 27)ః రేపు కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రముఖ వైద్యులు విచ్చేయున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




# యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5ను ప్రారంభించిన పొన్నం తరుణ్‌గౌడ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి, 27): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచవానిసింగారంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 కార్యక్రమాన్ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, ప్రధానకార్యదర్శి బండ్లగూడ క్రాంతిగౌడ్, మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు తోటకూర రాహుల్‌తో కలిసి ప్రారంభించారు. యువత వారి వాయిస్‌ను వినిపించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడనుందని తరుణ్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అంజన్‌కుమార్ గౌడ్, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఆకిటి యుగేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోటర్‌డ్యామ్‌లో పిల్లలకు స్పోర్ట్స్‌డే బహుమతుల ప్రధానం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 27): చౌదరిగూడ గ్రామంలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 1,2వ తరగతుల విద్యార్థులకు స్పోర్ట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఆర్ఎస్ ఎం.నవీన్‌కుమార్ మాట్లాడుతూ బాల్యం నుండి విద్యార్థులకు వివిధ రంగాలలో నైపుణ్యత పెంపొందించే విధంగా యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో విజేతలుగా నిలిచిన విజేతలకు నవీన్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ జి.శ్వేతరెడ్డి, ప్రిన్సిపాల్ కె.రూపారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌సినగర్‌లో ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన

**చేసిన కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి**



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 26):

తన వార్డు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేసినట్లు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం 1వ వార్డులో రూ.10లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి నాయకులు, ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వార్డు సమగ్ర అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్య, కరెంటు స్తంబాలు ఇతర నిర్మాణాలు చేపట్టి అభివృద్ధి పరచడంతో పాటు ప్రజా సంక్షేమానికి పాటుపడినట్లు తెలిపారు. పదవి కాలం ముగిసినప్పటికి ప్రజా సేవలోనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రమేష్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఇడేం చంద్రశేఖర్, వరికుప్పల లింగస్వామి, మాజీ వార్డుసభ్యులు వడ్లకొండ శివ, చందుపట్ల అశ్విని, సీనియర్ సిటిజన్స్ అంబుజం, సురేష్‌రావు, మల్లయ్యగౌడ్, ఎన్ఎఫ్‌సి యాదయ్య, మల్లిఖార్జున్‌రావు, కనకమహాలక్ష్మి, లింగాల రాధా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు తరలిరావాలి

▶▶ ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి ▶▶ 31న మొగిలిగిద్దకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : ప్రొఫెసర్ హరగోపాల్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : మొగిలిగిద్ద పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ ఎక్కడ ఉన్నా ఈ నెల 31 న పాఠశాలకు చేరుకోవాలని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని విజ్ఞాన డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద పాఠశాల ఏర్పాటై 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, చారిత్రక ఆనవాళ్లకు నిదర్శనంగా నిలిచిన పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని, పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో మంది ఉన్నత పదవుల్లో స్థిరపడిపోయారని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సమాచారాన్నే ఆహ్వానంగా భావించి పాఠశాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన మా తరం రానున్న తరాలకు ఆదర్శంగా నిలిచే విదంగా మారాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలి అనే ఆసక్తి అందరిలో వచ్చే విదంగా విద్యావ్యవస్థలో మార్పు తేవాలన్నారు. మొగిలిగిద్ద పాఠశాల గొప్ప తనాన్ని చాటి చెప్పేందుకు ఏడాది పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. మొగిలిగిద్ద పాఠశాలను అత్యాదునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలగా మార్చాలని సీఎంను గతంలో కోరామని అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పాఠశాలను సందర్శించి కావలసిన అవసరాలపై ప్రభుత్వానికి నివేదిక అందించారన్నారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో మాజీ సీఎం బూర్గుల రామకృష్ణారావు, మాజీ గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, రిటైర్డ్ ట్రాన్సకో ఎస్ఈ మహాత్మారెడ్డి వంటి వారు ఎంతోమంది చదువుకున్నారని వారంతా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వారే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు గొప్పవారు అవుతారని సమాజానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో విద్య ఎంతో కీలకమైనదని గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. 1873లో ఏర్పాటైన మొగిలిగిద్ద పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేణుగోపాల్ రావు, విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎస్ఈ మహాత్మారెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ మల్లి కార్జున్, ప్రొఫెసర్ వనమాల, పాలమూరు అద్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు భవాని శంకర్, విశ్వనాథ్, కరుణాకర్, చంద్రశేఖర్ రెడ్డి, మొగిలిగిద్ద గ్రామస్థులు శ్యాంసుందర్,దయాసాగర్, మఠం శశిధర్, మల్లేష్, శ్రీశైలం, రాజు, సురేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 27): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 33 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు పట్టలేక అలాగే ఉండి పోయి కొన్ని క్షణాల అనంతరం గుర్తుకు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, రాజు, లక్ష్మీ నారాయణ, రాము, వెంకట్‌రెడ్డి, రాధ కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోర్ పనులు చేయించిన బీజేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి దేవాలయం ప్రాంగణంలో పూలపల్లి రాజేందర్‌రెడ్డి సొంత నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమన్నారు. ఆలయంలో భక్తులు ఇబ్బందులు పడకుండా తన సొంత నిధులతో ఈ బోర్ వేయించినట్లు వివరించారు. ప్రజలకు అవసరమైన తన సేవలు అందిస్తూనే ఉంటానని వివరించారు. సుమారు 450 అడుగుల లోతులో నీరు రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో దేవాలయానికి, వేసవిలో గ్రామ ప్రజలకు నీటి కొరత తగ్గనుందన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : బీజేఎంసీ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ స్థానిక కార్పొరేటర్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ సంఘంతో స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా సెమినార్‌లో మెటీరియల్ ఆవిష్కరణ




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) :
మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా అనే సెమినార్‌ను అజీజ్‌నగర్‌లోని విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వింగ్స్ మీడియా, జీ5 మీడియా గ్రూపు ఆధ్వర్యంలో 21 వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ పి.కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ.. శివగురు ప్రభాకరన్ అనే ఐఏఎస్ అధికారి గురించి వివరించారు. తాను ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను ఎలా అధిగమించి, ఇంజనీరింగ్ పూర్తి చేసి నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ పరీక్షల్లో విజయాన్ని సాధించిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రజా సేవకు అంకితం అయిన ఆయన తన గ్రామంలో వారానికి రెండు రోజుల పాటు వైద్య సమస్యలను పరిష్కరించడానికి సేవ చేస్తానని శపథం చేశారని గుర్తు చేశారు.ఈ లక్ష్యాన్ని నెరవేర్చుడానికి, 2021 లో ఓ డాక్టర్‌ను వివాహం చేసుకున్నారన్నారు. ఐఏఎస్ అధికారిగా ఉన్న అధికారాలు, బాధ్యతల ప్రాముఖ్యతను ప్రదీప్ వివరించారు. అనంతరం సెమినార్‌లో అకాడమీ నిపుణులు రూపొందించిన పుస్తకాలను ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.వెంకటాచలం, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్, కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సృజనా, వింగ్స్ మీడియా, జీ5 గ్రూప్ డైరెక్టర్ గిరి ప్రకాష్, ఎడిటర్ గణేష్, మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 27):
షాద్‌నగర్ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నందు మరమ్మత్తులు, ట్రీ కట్టింగ్‌ల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని షాద్‌నగర్ ఏఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు షాద్‌నగర్ పట్టణంలోని అన్ని కాలనీలతో పాటుగా ఫరూఖ్‌నగర్, రాసుమల్లగూడెం, సోలీపూర్, సాయిబాలాజీ టౌన్ షిప్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

## షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అందె బాబయ్య, మాజీ కౌన్సిలర్ అనంతయ్య, గౌరవ అధ్యక్షులు జంగయ్య, మంగా వెంకటేష్, షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం అందె పెయిలయ్య, జంగయ్య, కుడుమల బాల్‌రాజ్, శ్రీధర్, మంగా అశోక్, సి.జానయ్య, యాదయ్య, జట్టి చంద్రయ్య, కట్టి కృష్ణయ్య, సదా నర్సింలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ లెవల్ - 2 పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సన్‌సిటీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : క్యాట్ లెవల్ 2 పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సన్‌సిటీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన 181 మంది విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, ప్రధాన ఉపాధ్యాయురాలు అనీస్ సుల్తానా అభినందించారు. ఈ పోటీలో 181 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. అందులో ముగ్గురు విద్యార్థులు రూ.2 వేల నగదు బహుమతి పొందగా, 13 మంది విద్యార్థులు రూ.వెయ్యి నగదు బహుమతులను పొందారని తెలిపారు. 63 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్స్ పొందగా 102 మంది విద్యార్థులు మెడల్స్ పొందారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డీన్ సుగుణాకర్, డీన్ వంశీధర్‌రెడ్డి, అకాడమీక్ ప్రధాన ఉపాధ్యాయుడు అబ్దుల్ రహీం, వివిధ విభాగాల ఇంచార్జులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేస్తూ ఓపిఎస్ ను పునరుద్ధరించాలని పిఆర్టియు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి


తహసిల్దార్‌కు మెమొరండం అందిస్తున్న పిఆర్టియు సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 27)ః సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించి 2004 నుండి అమలవుతున్న సిపిఎస్ ను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వ మాల చేస్తున్న యుపిఎస్ కాకుండా ఓపిఎస్ ను అమలుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని పిఆర్టియు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం మండల పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి మధ్యాహ్న భోజన విరామ సమయంలో మెమొరం డం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రాఘవేంద ర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నర్సిములు గౌడ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంటయ్య, జైపాల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్, తావూరియా నాయక్, వీరేశం, శ్రీశైలం మరియు జిల్లా బాధ్యులు సుధీర్, అపర్ణ, శేఖర్, తిరుపతిరెడ్డి మండల బాధ్యులు కృష్ణయ్య, ప్రకాష్, సంతోష్, వీరేశం పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

● మండల కాంగ్రెస్ నాయకులు


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 27)ఃగ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్.ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని గండి చెరువు గాదె కాలనీలో రూ.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి రవాణా సదుపాయం సజావుగా ఉండేందుకు రోడ్లను నిర్మిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు కృష్ణయ్య, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు లబ్ది ఏమీ లేదు

## గడ్డం రమేష్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 27)ః గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని శామీర్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రోత్సాహంతో శామీర్ పేట మండలంలోని పొన్నాల్ గ్రామం నాలుగు పథకాల పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం గొప్ప విషయం అని అన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడంలో విఫలమైందని, తాము అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా 80 ఇందిరమ్మ ఇండ్లు, 114 రేషన్ కార్డులు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 434 మందికి రైతు భరోసా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు మానేసి ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

# తాండూర్ ఉప తహసీల్దార్‌గా లలిత



**తాండూర్‌రూరల్, మేజర్‌న్యూస్ (జనవరి27):** తాండూర్ డిప్యూటీ తహసీ ల్దార్‌గా లలిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాండూరు డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన సందీప్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సబ్ కలెక్టర్ కార్యాల యంలో ధరణి విభాగంలో పనిచేస్తున్న లలితను డిప్యూటీ తహశీల్దార్ గా తాండూర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

# పోచారం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు


ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి పూలబొకే అందిస్తున్న కమిషనర్ వీరారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) : పోచారం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కమిషనర్ వీరారెడ్డి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. పోచారం మున్సిపాలిటీలో పాటు పిర్జాదీగూడ, బోడుప్పల్ కార్పోరేషన్లకు ప్రత్యేక అధికారి పిర్జాదీగూడలోని కార్పోరేషన్ కార్యలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన శ్రీనివాస్



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 27)ః మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకులు అగ్గనూర్ గ్రామనికి చెందిన శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతారం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి యువ నాయకులకు చేరుతుండటం సంతోషకరమని అన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

పరిగి మండలం నస్కల్ గ్రామంలో ఘటన...


ప్రమాదవశాత్తులో బావిలో పడి మృతి చెందిన సుబాన్.

పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 27). ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పరిగి మండలం నస్కల్ గ్రామంలో చోటు చేసుకుంది. పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉదాంద్ర సుభాన్ (45) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించే వాడు. ప్రస్తుతం పొలంలో వేరు శనగ పంట వేశారు. వేరు శనగ అడవి పందులు నాశనం చేస్తున్నాయని రాత్రి సమయాల్లో పందులు రాకుండా పొలంలోనే నిద్రిస్తూ కాపల్ కాచేవాడు. గత పది రోజులుగా వెళ్తున్న సుభాన్ 25 వ తేదీన రాత్రి పొలానికి వెళ్లి 26 వ తేదీన తిరిగి ఇంటికి రాలేదు. దీంతో చుట్టూ పక్కల వెతకగా 27వ తేదీన ఉదయం పక్క పొలం సమీపంలో బావి దగ్గర సుభాన్ చెప్పులు, టవాల్ కనిపించడంతో గ్రామస్తులు అనుమానం వచ్చి బావిలో వెతకగా బావిలో శవం బయట పడింది. బావిలో పావురాల గుడు ఉండటంతో వాటిని తీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందినట్లు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఉదాంద్ర రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఎంఐఎం పటిష్టతకు కృషి చేయాలి

ఎస్‌బీ.గుల్షన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్


ఎస్‌బీ.గుల్షన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్

కొడంగల్, జనవరి 27 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గంలో ఎంఐ ఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ అన్నారు. కొడంగల్ మీదుగా హల్‌కట్ట షరీఫ్, గుల్బర్గకు వెళ్తున్న ఆయన కొడంగల్‌లో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. ప్రజల పక్షాన ఉంటూ సమస్యలపై పోరాడుతున్న ఎస్‌బీ.గుల్షన్‌ను ఆయన అభినందించారు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో ఎంఐఎం పార్టీ నిత్యం కులమతాలకతీతంగా ప్రజల పక్షాన ఉంటూ పోరాటం కొనసాగిస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు ప్రజాసే వలో ముందుండాలని, ప్రజలకు చేరువయ్యేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కార్పోరేటర్ జాఫర్, నాయకులు షేక్ రుమాన్, ఎండీ. సర్తాజ్‌హుసేన్, షేక్ ఆబీద్, ఎండీ.దానిష్, షేక్ ఖాలీద్, ఎండీ.నాసర్ పాల్గొన్నారు.

# తూము కుంట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బి. సంధ్య బాధ్యతల స్వీకారం


స్పెషల్ ఆఫీసర్ బి.సంధ్యకు స్వాగతం పలుకుతున్న కమిషనర్ ఆర్.వెంకట గోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 27)ః తూము కుంట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బి. సంధ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ గోపాల్ ఆమెను సాదరంగా స్వాగతించి, శాలువాతో సన్మానించారు. అనంతరం బి. సంధ్య వివిధ విభాగాల పనితీరును పరిశీలించేందుకు సిబ్బందితో సమావేశం నిర్వహించి సమాచారాన్ని తెలుసుకున్నారు.

# దమ్మాయిగూడ పురపాలక సభ్యులకు వీడుకోలు - ఘన సన్మానం



కీసర, మేజర్ న్యూస్, జనవరి 27:దమ్మాయిగూడ పురపాలక సంఘ పాలక వర్గ సభ్యుల ఐదు సంవత్సరాల విజయవంతమైన పదవీకాలం ముగింపు సందర్భంగా తిరుమల గార్డెన్‌లో సోమవారం వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి అధ్యక్షత వహించారు. ఆమె సభ్యులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజే శారు.ఈ సందర్భంగా కమిషనర్ ఏ. నాగమణి మాట్లాడుతూ, "గత ఐదు సంవత్సరాలుగా



దమ్మాయిగూడ పురపాలక సభ్యులు పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని పొందారు. వారి సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రా యంగా నిలిచాయి." మాజీ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్ మాట్లాడుతూ, "సభ్యుల సహకారం వల్లనే అభివృద్ధి పనులు విజయవంతమ య్యాయి. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం మా ప్రాధాన్యతగా భావించాము," అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఈ ఎస్. బాల మురళి, మేనేజర్ ఏ. వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగళ్‌పూరి వెంకటేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ ఐదు సంవత్సరాల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారందరి సేవలను ప్రజలు ప్రశంసించారు.

# కుమ్మరి భాస్కర్ మిస్సింగ్

## • కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



కీసర,మేజర్ న్యూస్ (జనవరి,27):నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన కుమ్మరి భాస్కర్ (42), వృత్తి: పెయింటింగ్ కాంట్రాక్టర్, అదృశ్యమైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదైంది. ఫిర్యాదు చేసిన కుమ్మరి అర్చన వివరాల ప్రకారం, భాస్కర్ జనవరి 27న ఫోన్ ఇంట్లో ఉంచి, బయటకు వెళు_న్నానని చెప్పి వెళ్లాడు. సాయంత్రం 5:30 గంటల సమయంలో ఒక తెలిసిన వ్యక్తి ఫోన్ నంబర్ ద్వారా, తన భర్త కుషాయిగూడ మార్కెట్‌లో ఉన్నట్లు సమాచారం ఇచ్చాడు. అతను "కూరగాయలు తెస్తానని" చెప్పినా, ఆమె "ఇంటికి రావాలని" కోరింది. అయితే భాస్కర్ ఇంటికి తిరిగి రాలేదు. **మిస్సింగ్ వ్యక్తి వివరాలు:** ఎత్తు: 5'5", వర్ణం: నలుపు, ముఖ ఆకారం: ఒవల్, నలుపు ప్యాంటు, పింక్ షర్టు ధరించి, కుడి భుజంపై "ఓం" టాటూ ఉంది. **పోలీసుల ప్రకటన:** భాస్కర్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు అనేకచోట్ల వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. భాస్కర్ ఆచూకీకి సంబంధించిన సమాచారం తెలిసిన వారు తక్షణమే కీసర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.దర్యాప్తు కొనసాగుతోంది.

# బాచుపల్లిలో ముగిసిన క్రికెట్ లీగ్ పోటీలు

## బహుమతులు అందించిన యూత్ నాయకుడు ఎగిరిశెట్టి నరేష్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 27): కందుకూరు మండలం బాచుపల్లిలో బీపీఎల్ సీజన్- 7 క్రికెట్ పోటీలు ముగిసాయి. ఆర్గనైజర్ మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్ ఆద్వరయంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు యూత్ నాయకులు ఎగిరిశెట్టి నరేష్ సహకారంలో బహుమతులు అందించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రీడలు నిర్వహించగా 6 టీమ్‌లు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన పరమేష్ జట్టుకు 12 వేల రూపాయలు, విన్నర్ షేర్ బాబ జట్టుకు 8 వేల రూపాయలు నరేష్ నగదు బహుమతి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏటా సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గ్రామంలో పండుగ




వాతావరణంతో పాటు క్రికెట్ ద్వారా యువకుల్లో నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని అన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపల్ చైర్మన్ పదవీకాలం ముగింపు సందర్భంగా ఘన సన్మానం





కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 27):నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి పదవీకాలం ముగింపు సందర్భంగా, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం షామిర్‌పేటలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌గా పదవీకాలం పూర్తి చేసిన బిజ్జ శ్రీనివాస్ గౌడ్‌ను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, "చంద్రా రెడ్డి నాయకత్వంలో నాగారం మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆయన ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారు. అలాగే, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ కూడా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక నాయకులు, పాల్గొని వేడుకకు విశిష్టతను చేకూర్చారు.

# సమాచార హక్కు పరిరక్షణకు కృషి చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, 3 న్యూస్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ, డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో, ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ .. అవినీతి నిర్మలనలో కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తూన్న వికాస సమితి కృషి అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు గతంలోని పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరించారని ఆ తీరు సరైంది కాదని అన్నారు.ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పారదర్శకత పాలన కొరకు,అవినీతి రహిత అధికారులను నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి గారి నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. ప్రజా పాలన నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను పారదర్శకంగా నియమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 3 న్యూస్ చానల్, విశ్వంభర చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై హేమలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడుమూరి దయాకర్ రావు, వేమి

# గాంధేయవాది విశ్వసాహితీ అధినేత డా.పోతుకూచి 97వ జయంతి వేడుకలు

## 'పోతుకూచి' శతజయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలి-వక్తల డిమాండ్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలుగు నేలపై తొలి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించిన తొలితరం సాహితీవేత్త , సాహితీభీష్మాచార్యులు, విశ్వసాహితీ సంస్థ వ్యవస్థాపకులు,శ్రీకృష్ణభగవానుని ఆరాధకుడు ,గాంధేయవాది డా.పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి వేడుకలు అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో ఆత్మీయంగా నిర్వహించారు. 16మంది సామితీవేత్తలను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు.. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వరిజిస్ట్రార్ డా.టి.గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పోతుకూచి సాహితీవైభవాన్ని వివరించారు. ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి, నేటినిజం పత్రిక సంపాదకుడు బైసదేవదాసు,తంగిరాల చక్రవర్తి, గోళ్లమూడి పద్మావతి,ఏబీబీఎస్ఎస్ అధ్యక్షులు ఆచార్యకడారు సత్యమూర్తి అతిథులుగా పాల్గొన్నారు.పులిగడ్డ విజయలక్ష్మి, పంకజామల్లిక్, పులివర్తికృష్ణమూర్తి ,కూరచిదంబరం తదితరులను సత్కరించారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులను సత్కరించారు.గాంధేయవాది పోతుకూచి శతజయంతి వేడుకలను



రాష్ట్రప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, సాహితీవేత్తలు అంతా కలిసి ఆయన శతజయంతి వేడకలను ప్రపంచ తెలుగు మహాసభలుగా నిర్వహించుకోవాలని వక్తలు సూచించారు

# మధురానగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

## బాల బాలికలకు ఆటల పోటీలు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీలోని సంక్షేమ సమితి భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన కమిటీ సభ్యులకు, సంక్షేమ సమితి జీవిత సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సంక్షేమ సమితి వారు కాలనీ బాల బాలికలకు షటిల్, రన్నింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, పెయింటింగ్, మ్యూజికల్ చైర్స్, ఫ్యాన్సీడ్రెస్, బాలికలకు స్కిప్పింగ్, రంగోలి, సీనియర్ సిటిజెన్స్‌కు ఫాస్ట్ వాకింగ్ పోటీలను నిర్వహించారు.